క్లుప్తంగా

కల్వర్టు నిర్మాణానికి మోక్షం



పరిశీలిస్తున్న మేయర్ అనిల్‌కుమార్

కోల్‌సిటీ: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్‌లో ఎట్టకేలకు కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. నగర మేయర్ బంగి అనిల్‌కుమార్ ప్రాతినిథ్యం వహిస్తున్న 30వ డివిజన్‌లోని గర్ లో చాలాకాలంగా కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. నగర మేయర్ జోక్యంతో రూ.12లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్ ముందుకు వచ్చాడు. గురువారం కాంట్రాక్టర్ తెప్పించిన మెటీరియల్‌ను మేయర్ పరిశీలించారు. కల్వర్ట్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి త్వరితగ తిన పూర్తి చేయాలని మేయర్ ఆదేశించారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక



అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పాలకుర్తి: మండలంలోని జీడీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల యూనివర్సల్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ బుధవారం తెలిపారు. ఈనెల 4న సెంటినరీ కాలనీలో జరిగిన జిల్లాస్థాయి నెట్‌బాల్ పోటీల్లో విద్యార్థులు అష్రజియా, రిజాతబస్సుమ్, ఏంజలి, అంకిత్‌చరణ్, అభిషేక్, సాయిప్రణీత్, రాంచరణ్ ప్రతిభ కనబరిచారు. ఈనెల 8, 9, 10వ తేదీల్లో నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే పోటీల్లో పాల్గొంటారని ఇస్మాయిల్ వివరించారు. విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు హెచ్‌ఎం.అఫ్జల్, ఉపాధ్యాయులు అభినందించారు.

గోశాలలో హోమం, ప్రత్యేక పూజలు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీలో ఉన్న శ్రీధర్మశాస్త్ర గోశాలలో వార్షికోత్సవం సందర్భంగా హోమం నిర్వహించారు. గోశాలలో గురువారం నుంచి శనివారం వరకు పలు రకాల పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శ్రీధర్మశాస్త్ర గోశాల ఫౌండర్ చైర్మన్ సూర్య దంపతులు తెలిపారు. రాజ్‌కుమార్, రవీందర్ పాల్గొన్నారు.

స్కేటింగ్‌లో 'ఖని' చిన్నారుల ప్రతిభ



గోదావరిఖని టౌన్: గోదావరిఖని శివాజీనగర్‌కు చెందిన సాయి రిషిక్, అభిరాసందన్‌లు గురువారం కరీంనగర్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ–స్పీడ్ స్కేటింగ్ అండర్–11 ఈవెంట్‌లో గోల్డ్ మెడల్స్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

నిధులు మంజూరు చేయండి

రామగిరి: మండలంలోని ఆదివారంపేట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని గురువారం మంత్రి శ్రీధర్‌బాబుకు మాజీ జెడ్పీటీసీ దంపతులు మైదం భారతి–వరప్రసాద్ వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణం, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు సంబంధించిన పలు ప్రతిపాదనలు మంత్రికి అందజేశారు. అభివృద్ధి పనులకు త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు చింతల కిషన్‌రెడ్డి, కన్నూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం జయప్రదం చేయాలి

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం ఎదుట శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీశ్ తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

నియామకం

జ్యోతినగర్: చేనేత ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీకి చెందిన వొల్లాల మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శిగా వి.కమలాకర్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఆడెపు శంకర్ నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్, జిల్లా అధ్యక్షుడు ఆడెపు శంకర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఆరురోజులుగా తాగునీరు రావట్లేదు

- ఖాళీ బిందెలతో రోడ్డుపై మహిళల నిరసన



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా సింగరేణి ప్రభావిత ప్రాంతమైన యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ హనుమాన్ నగర్ ఏరియాలో ఆరు రోజుల నుంచి సింగరేణి తాగునీరు పంపులు రావడం లేదని గురువారం మహిళలు రోడ్డుపై ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. రామగుండం మున్సిపల్ వారు ఇస్తున్న మిషన్ భగీరథ నీరు కూడా మూడు రోజులకు ఒకసారి వస్తోందని, నిత్యావసరాలకు నీరు సరిపోవడంలేదని వాపోయారు. గతంలో మున్సిపల్ వారు భగీరథ నీరు రోజువిడిచి రోజు వచ్చేది. వారంరోజుల నుంచి సరిగా రాకపోవంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సింగరేణి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

గోదావరిఖని: గంజాయి విక్రయించినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. స్థానిక గంగానగర్ ఏరియాలో గురువారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 13 వాహనాలను సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సెల్ ఫోన్ ద్వారా బ్యాంకు లావాదేవీల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపొద్దన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. తనిఖీల్లో సీఐ రవీందర్, ఎస్సైలు శ్రీనివాస్, రమేశ్, భూమేశ్, స్పెషల్ పార్టీ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ప్రమాదబీమా చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల: మండలంలోని కనగర్తి, జీలకుంట గ్రామాల్లో విద్యుత్ ప్రమాదంలో ఇటీవల నల్ల శ్రీనివాస్‌రెడ్డి, కుందారపు రాజయ్య మృతి చెందారు. వారి కుటుంబాలకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు గురువారం రూ10లక్షల విలువైన ప్రమాదబీమా చెక్కులను పెద్దపల్లి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. జీలకుంటకు చెందిన నల్ల శ్రీనివాస్‌రెడ్డి కుటుంబానికి రూ.5లక్షలు, కనగర్తికి చెందిన కుందారపు రాజయ్య కుటుంబానికి రూ.5లక్షల చెక్కు అందజేశారు. విద్యుత్ శాఖ ఏడీఏ మధుకర్, ఏఈఈ మోహన్‌నాయక్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక



పెద్దపల్లిరూరల్: అభినందిస్తున్న హెచ్‌ఎం లక్ష్మయ్య



సుల్తానాబాద్: సన్మానిస్తున్న కృష్ణప్రియ

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం నిట్టూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎండీ.టీనా అండర్–17 ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఖమ్మం జిల్లా కల్లూరులో శుక్రవారం నుంచి జరిగే పోటీల్లో పాల్గొననున్న టీనాను హెచ్‌ఎం లక్ష్మయ్య, పీఈటీ పిట్ట భాస్కర్ అభినందించారు.

సుల్తానాబాద్ విద్యార్థులు..

సుల్తానాబాద్: పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన కావ్య రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైందని ఆ పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్ తెలిపారు. గురువారం పాఠశాలలో విద్యార్థినిని సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాటేటి కృష్ణప్రియ, వ్యాయామ ఉపాధ్యాయులు ఇక్బాల్, సత్యం, శివ, సతీశ్ ఉన్నారు.

సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని మామిడి మనీష రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు. కళాశాలలో మనీషను గురువారం సత్కరించారు. ఇటీవల కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాల స్థాయి ఎస్జీఎఫ్ అండర్19 ఖోఖో పోటీలు నిర్వహించారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మామిడి మనీష ఖోఖోలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్పోర్ట్స్ గేమ్స్ ఇన్‌చార్జి కె.సునీల్ తెలిపారు. విద్యార్థినిని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపకులు మాధవీలత, గణేశ్, హరికృష్ణ, మమత అభినందించారు.



సుల్తానాబాద్: సన్మానిస్తున్న అధ్యాపకులు

చెట్లకొమ్మలు తొలగింపు



చెట్లకొమ్మలు తొలగిస్తున్న విద్యుత్‌శాఖ సిబ్బంది

సాక్షి స్పందన

కమాన్‌పూర్: మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే దారిలో విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న చెట్లకొమ్మలను గురువారం విద్యుత్‌శాఖ సిబ్బంది తొలగించారు. సాక్షి దినపత్రికలో విద్యుత్ తీగలకు అల్లుకున్న చెట్లకొమ్మలు అనే కథనం గురువారం ప్రచురితమైంది. స్పందించన విద్యుత్‌శాఖ అధికారులు చెట్లకొమ్మలను తొలగించారు. విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు లేకుండా చేసి సమస్య పరిష్కరించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్సీగా గెలిపిస్తే జిల్లా గ్రంథాలయ భవనానికి కృషి

సుల్తానాబాద్: రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే జిల్లా గ్రంథాలయం శాశ్వత భవన నిర్మాణానికి కృషి చేస్తానని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్‌ను ఆయన నివాసంలో గురువారం కలిసి సన్మానం చేశారు. అనంతరం నరేందర్‌రెడ్డిని అన్నయ్యగౌడ్ సన్మానించారు. ఎర్రంశెట్టి మునీందర్, వేముల కిరణ్, శ్యాంసుందర్‌రెడ్డి, సత్యగోపాల్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల ఎండీ

ధర్మారం: మండల కేంద్రంలోని సాయి మణికంఠ హైస్కూల్ విద్యార్థి రిత్విక రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ సాయికుమార్ తెలిపారు. జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ హ్యాండ్‌పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 8, 9, 10వ తేదీల్లో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. రిత్వికను పాఠశాల కరస్పాండెంట్ జైన సురేశ్‌కుమార్, ఎండీ రమాదేవి, పీఈటీ సాయికుమార్ అభినందించారు.

• 'ఖని'లో వివాహిత అదృశ్యం



గోదావరిఖని: స్థానిక విఠల్‌నగర్‌కు చెందిన జినేటి అనిత(25) అదృశ్యమైనట్లు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. అనితకు పదేళ్ల క్రితం గుంటూరుపల్లికి చెందిన కృష్ణారెడ్డితో వివాహమైంది. వారికి ఒక కూతురు, కొడుకు ఉన్నారు. ఈనెల 6న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయిందన్నారు. తల్లి రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు సెల్ 8712 656516 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

• బియ్యం అందజేత

జూలపల్లి: మండల కేంద్రానికి చెందిన నిరుపేద ఒల్లాజీ రాజయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు. కాగా గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రఘువీర్‌సింగ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంస్థ తరఫున 50కేజీల బియ్యం అందజేశారు.

• బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా కొండయ్య

ధర్మారం: బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా ఖిలావనపర్తి మాజీ సర్పంచు సాగంటి కొండయ్యను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ నియామకం పత్రం అందించారు. కొండయ్య మాట్లాడుతూ మండలంలోని బీసీ సంక్షేమం కోసం కృషిచేస్తానని పేర్కొన్నారు.

• అమరవీరుల సంస్మరణ సభ జయప్రదం చేయండి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేటలో ఈనెల 9న నిర్వహించే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి మార్త రామన్న కోరారు. పెద్దంపేటలోని భగత్‌సింగ్ విగ్రహం వద్ద గురువారం సంస్మరణ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రజాపంథా జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు బండి అశోక్, మాటేటి పోశం, కల్పన, నాగరాజు, ఉడుత శ్రీనివాస్, ఓదెలు, లగిశెట్టి శ్రీనివాస్, రాజేశం ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

• పెద్దపల్లిలో అన్నదానం

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని జెండాకూడలి వద్ద గురువారం దారుల్‌ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదినం సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమల్ కిషోర్ శారడ, కార్యదర్శి సయ్యద్ మస్రత్, మాజీ జెడ్పీటీసీ సారయ్యగౌడ్ పాల్గొని అన్నదానం చేశారు.

• సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

జూలపల్లి: సమగ్ర వివరాలతో సర్వే పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దారు స్వర్ణ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎన్యుమరేటర్లకు సర్వేపై శిక్షణ, అనంతరం జూలపల్లిలో సమగ్ర సర్వే ప్రారంభించారు. ఎంపీడీవో పద్మజ, ఏఎస్‌వో ప్రకాశ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

• వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొత్కపల్లి రైల్వేగేట్ సమీపంలో గ్రామంలో ఏఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. గేట్ మీదుగా సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్, జమ్మికుంట వైపు వెళ్లే అనుమతి లేని వాహనాలకు జరిమానా విధించారు.

• పాడి పెంపకంపై ప్రత్యేక దృష్టిసారించాలి

ఓదెల: రైతులు పాడి పెంపకంపై ప్రత్యేక దృష్టిసారించాలని ఓదెల పశువైద్యాధికారి మల్లేశం అన్నారు. మండలంలోని కొమిరలో గురువారం కరీంనగర్ పశుగణాభివృద్ధి సూపర్‌వైజర్ రాఘవ గారి ఆధ్వర్యంలో కృత్రిమ గర్భధారణ దూడల ప్రదర్శన, గాలికుంటు నివారణ టీకాలు వేశారు.

• ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు బ్లాంకెట్ల పంపిణీ

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని ఎస్సీ హాస్టళ్ల విద్యార్థులకు ఉలెన్ బ్లాంకెట్లను గురువారం ఎస్సీకులాల సంక్షేమశాఖ అధికారి నాగలేశ్వర్ పంపిణీ చేశారు. అధికారులు సత్యనారాయణ పాల్గొన్నారు.

• ఏఎస్సైకి సన్మానం

రామగిరి: రామగిరి పోలీసుస్టేషన్‌లో ఇటీవల ఏఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఈదునూరి స్వామిని గురువారం కల్వచర్ల బీఆర్‌ఎస్ నాయకులు సన్మానించారు. గ్రామశాఖ అధ్యక్షుడు జాపతి శేఖర్, మాజీ ఎంపీటీసీ కిష్టయ్య, సీనియర్ నాయకులు పోచం, ఓదెలు, శంకర్, కృష్ణ పాల్గొన్నారు.

• ఫోన్ అప్పగింత

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన బొజ్జ సంపత్ ఇటీవల తన సెల్‌ఫోన్ పోగొట్టుకోగా స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాధితుడు సంపత్‌కు ఏఎస్‌ఐ రాంచంద్రం ఫోన్ అందజేశారు. పీసీ శ్రీకాంత్ ఉన్నారు.

• చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఓదెల: మండలంలోని పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధి హరిపురం గ్రామానికి చెందిన గ్యారవేని శ్రీనివాస్(40)అనే యువకుడు నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఎస్సై జి.అశోక్‌రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గతనెల 24న శ్రీనివాస్‌తో పాటు మరోవ్యక్తి బైక్‌పైన కొలనూర్ నుంచి హరిపురం గ్రామానికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి తల్లి భూమక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ముత్తారం: మండలంలోని మైదంబండకు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను గురువారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. కాల్వశ్రీరాంపూర్ మండలం మొట్లపల్లికి చెందిన పోగుల గణేశ్ ట్రాక్టర్‌లో మానేరు ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.



ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ ప్రధాన చౌరస్తాలో పశువులు రోడ్డుపై నిద్రించడంతో ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి రోడ్డుపై సంచరిస్తున్న పశువులను బంజర్‌దొడ్డికి తరలించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం



రాజయ్యను సన్మానిస్తున్న అధికారులు

రామగిరి: ఆర్జీ–3 పరిధిలో సెక్యూరిటీ విభాగంలో జూనియర్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పుట్టపాక రాజయ్య ఆర్జీ–2కు బదిలీ అయ్యారు. కాగా రాజయ్యను గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి షబీరుద్దీన్, తాగబోయిన లింగయ్య, తోట రాజేశ్, వేముల ధర్మరాజు, సంపత్, ఓదెన్న, సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలి



ఓదెల: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి

ఓదెల: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పొత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి కోరారు. మండలంలోని గూడెం, బాయమ్మపల్లె, ఇందుర్తి గ్రామాల్లో గురువారం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. మాజీ సర్పంచులు పడాల రాజు, తొల్సూరి కొమురయ్యయాదవ్, రైతు సమన్వయ సమితి మాజీ చైర్మన్ కావటి రాజు పాల్గొన్నారు.

రామగిరి: మండలంలోని కల్వచర్ల, లొంకకేసారం, రత్నాపూర్, నాగేపల్లి, నవాబ్‌పేట, బేగంపేట, లద్నాపూర్, రాజాపూర్ గ్రామాల్లో గురువారం సెర్ప్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈవోలు అరవింద్, నవీన్, సీసీలు శంకర్, బాపు, శోభ, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

ముత్తారం: మండలంలోని మచ్చుపేట, మైదబండ, కేశనపల్లి, ముత్తారంలోని ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఐకేపీ ఏపీఎం పద్మ ప్రారంభించారు. మండల వ్యవసాయాధికారి అనూష, ఐకేపీ అధికారులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

పాలకుర్తి: రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని కన్నాల సింగిల్‌విండో చైర్మన్ బయ్యపు మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బసంత్‌నగర్, పాలకుర్తి, కొత్తపల్లి, రామారావుపల్లి గ్రామాల వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించారు. తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో శశికళ, రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలీఠాకూర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, నాయకులు పాత రవీందర్, పర్శవేని శ్రీనివాస్, రాజమౌళి, రాజేశం, శ్రీనివాస్, నారాయణ, రాజు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే నయం చేయొచ్చు



చిత్రపటాన్ని ప్రదర్శిస్తున్న డాక్టర్ రమాదేవి

సుల్తానాబాద్: క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే నయం చేయడానికి మందులు అందుబాటులో ఉన్నాయని సుల్తానాబాద్ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.రమాదేవి అన్నారు. మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ సంయుక్తంగా క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన స్కిట్ వీక్షకులందరినీ ఆకట్టుకుంది. డాక్టర్ రమాదేవి, జిల్లా కో–ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సంజీవ్‌కుమార్, ప్రతినిధులు సాంబమూర్తి, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

కేజీబీవీలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఎల్లంపల్లిలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో అసిస్టెంట్ కుక్ పోస్టు కోసం మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కేజీబీవీ ప్రత్యేకాధికారి తొటం కల్పన తెలిపారు. మహిళా అభ్యర్థులు 18ఏళ్లు నిండి పదో తరగతి ఉత్తీర్ణత పొందిన బీసీ–ఏ అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు ఉన్న హాస్టళ్లలో పనిచేసిన అనుభవం కలిగి ఉండాలన్నారు. ఈనెల 13లోగా విద్యార్హత, ఆధార్, నివాస ధృవీకరణ పత్రాలతో ఉదయం 10నుంచి దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

సింగరేణి కబ్జా స్థలాలను పేదలకు పంచుతాం

గోదావరిఖని: కబ్జాకు గురైన సింగరేణి స్థలాలను పేదలకు పంచడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేశ్, మహంకాళి స్వామి అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నాలాపై కట్టిన నిర్మాణాలు తొలగిస్తే దాన్ని ఎమ్మెల్యేపై నెట్టడం సరికాదన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్‌వన్‌గా నిలబెట్టాలన్న ఆలోచనతో ఎమ్మెల్యే ముందుకు సాగుతుంటే, మాజీ ఎమ్మెల్యే చందర్, కార్పొరేటర్ పెంట రాజేశ్ ఇద్దరూ అనవసర ఆరోపణలు చేస్తున్నారన్నారు. నాయకులు శ్రీనివాస్, ముస్తఫా, రమేశ్, ప్రకాశ్, శ్రీనివాస్‌రెడ్డి, ఓదెలు, శంకర్, సింహాచలం పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు సన్మానం

రామగుండం: లింగాపూర్ ఆదర్శ విద్యాలయానికి బదిలీపై వచ్చిన ప్రిన్సిపాల్ సదానందంను గురువారం ఎస్‌ఎంసీ చైర్మన్ జి.ప్రశాంత్ ముదిరాజ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. పేరెంట్స్ కమిటీ సభ్యులు దేవేందర్‌రెడ్డి, వేణు ఉన్నారు.

ఎఫ్‌ఎల్‌ఎన్ అమలుపై పాఠశాలల సందర్శన

ఎలిగేడు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు జరుగుతున్న ఎఫ్‌ఎల్‌ఎన్ విద్యాప్రమాణాల అమలు తీరును గురువారం నర్సాపూర్‌లోని యూపీఎస్, ధూళికట్ట ప్రాథమిక పాఠశాలలను కాంప్లెక్స్ హెచ్‌ఎం గంగ్ర దేవేందర్‌రావు జిల్లా రిసోర్స్ పర్సన్ సంపత్‌రెడ్డి సందర్శించి మానిటరింగ్ చేశారు. సీఆర్పీ లక్ష్మీనారాయణ పాఠశాలలను గైడ్ చేశారు.

నేడు ఆలయంలో గణపతి హోమం

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఫెర్టిలైజర్‌సిటీ టౌన్‌షిప్‌లోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని శుక్రవారం గణపతి హోమం, మాలధారణ నిర్వహిస్తామని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది.